క్లుప్తంగా

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి



హాల్‌టికెట్లు పంపిణీ చేస్తున్న ఆర్డీవో శ్రీనివాస్

మెట్‌పల్లిరూరల్: విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకురావాలని మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ, చేసి మాట్లాడారు. కష్టపడి చదివితేనే ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు సంపాదించి ఉన్నత స్థానాల్లో నిలుస్తారన్నారు. చదువుతోనే భవిష్యత్తు ఉంటుందన్నారు. కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అధ్యాపకులే సొంతంగా ఖర్చు పెట్టి విద్యార్థుల ఆకలి తీర్చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ ప్రవీణ్ కుమార్

కోరుట్ల రూరల్: సైబర్ నేరాలతో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలు, సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాలు తెలుపొద్దన్నారు. సోషల్ మీడియా పోస్టులు, ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆన్‌లైన్, సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సి పాల్ బూర్ల నరేశ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లిఖార్జున్, సుఖప్రద,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖశాంతులతో ఉండాలి



బొడ్రాయి ఉత్సవాల్లో కొప్పుల ఈశ్వర్

ధర్మపురి: గ్రామ దేవతల దీవెనలతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని గాదెపెల్లిలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాత్సోవ ఉత్సవాలకు కొప్పుల హాజరై బొడ్రాయి భూలక్ష్మికి ప్రత్యేక పూజలు జరిపి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలు పాడి పంటలతో పాటు ఆరోగ్య ఐశ్వర్యాలతో తుల తూడాలని అమ్మవారిని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

పెగడపల్లి: ఉద్యోగరీత్యా బదిలీలు సహజమేనని అంకితభావంతో పని చేసిన ఉద్యోగికి చిరకాల గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు అన్నారు. పెగడపల్లి ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై వెళ్తున్న పుల్లయ్యను మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు గురువారం కార్యాలయంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. అలాగే నూతనంగా వచ్చిన ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెండెంట్ చక్రధర్‌గౌడ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'అడ్లూరి'కి మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ



అడ్లూరిని పరామర్శిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

గొల్లపల్లి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగారావు పరామర్శించారు.

జోరుగా వడ్డీ వ్యాపారం..

- నెలకు సుమారు రూ.15 కోట్ల వ్యాపారం
- 10 నుంచి 15 శాతం వడ్డీ వసూలు
- తుప్పపడుతున్న తాకట్టు వాహనాలు



పోలీసులు స్వాధీనం చేసుకున్న బాండ్ పేపర్లు, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు (ఫైల్)



వడ్డీ వ్యాపారి ఇంట్లో సోదాలు చేస్తున్న పోలీసులు (ఫైల్)

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని బైపాస్‌రోడ్‌లో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు, కార్ల రిజిస్ట్రేషన్ పత్రాలు, వాహనాలను తాకట్టు పెట్టుకుని సుమారు రూ.2 కోట్ల మేరకు అప్పులు ఇచ్చాడు. వారికి నూటికి రూ.10 నుంచి రూ.15 వడ్డీ వసూలు చేస్తున్నాడు.

కోరుట్ల పట్టణానికి చెందిన ఓ వ్యాపారి, జిల్లా కేంద్రంలోని పురాణిపేటకు చెందిన ఓ వడ్డీ వ్యాపారి బంగారం, భూమిని మార్టిగేజ్ చేయించుకుని తాకట్టు పెట్టుకుని కోట్లాది రూపాయల అప్పు ఇస్తున్నారు. వడ్డీ మాత్రం రూ.10 నుంచి రూ.15 వరకు వసూలు చేస్తున్నారు. అలాగే భూమి మార్టిగేజ్ చేయించిన మార్టిగేజ్ తొలగించిన ఖర్చు కూడా అప్పు తీసుకున్న వారే భరించాలి. కొంతమంది నమ్మకం లేని వ్యక్తుల భూములను రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. దీంతో వారు తిరిగి అప్పు చెల్లించిన ఖర్చులతో సహా వారే పెట్టుకుని వారి భూమిని వారే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

అవసరానికి మించి చేసిన అప్పు అనర్థాలకు దారితీస్తోంది. సామాన్యుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని వడ్డీ వ్యాపారులు పెద్ద ఎత్తున వడ్డీలకు ఇస్తూ అందినంత వడ్డీ వసూలు చేస్తున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా వడ్డీ వ్యాపారం భారీగా కొనసాగుతోంది. దీంతో వాహనాల యజమానులు వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు పెట్టి వడ్డీ వ్యాపారుల నుంచి డబ్బులు తీసుకుంటున్నారు. దీంతో వారికి సమయానికి అందకపోవడంతో అప్పు చెల్లించడంలో జాప్యం అయితే వాహనానికి వచ్చే మార్కెట్ రేటు కంటే అప్పు ఎక్కువ కావడంతో తాకట్టు పెట్టిన వారు వాహనాలను కూడా తీసుకెళ్లడం లేదు. దీంతో వాహనాలను ఆ వాహనాలను అద్దెకిస్తూ సంపాదిస్తున్నారు.

ఇతర ప్రాంతాల్లో అద్దె

కార్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు తాకట్టు పెట్టి వడ్డీకి డబ్బులు తీసుకున్న వాహన యజమానులు సరైన సమయంలో బాకీ చెల్లించకపోవడంతో వడ్డీ వ్యాపారులు ఆ వాహనాలను ఇతర ప్రాంతాల్లో అద్దెకిస్తూ నెలనెలా పెద్ద ఎత్తున డబ్బులు సంపాదిస్తున్నారు. దీంతో వాహన యజమానులు డబ్బు చెల్లించి వాహనాలు కావాలని కోరితే కొంత సమయం తీసుకుని వాహనాలను తీసుకువచ్చి అప్పగిస్తున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు



వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీ వసూలు చేసినట్లు గానీ, వాహనాలను, బంగారం, భూములు తాకట్టు పెట్టుకుని అప్పులు ఇవ్వడం చట్ట విరుద్ధం. అధిక వడ్డీ వసూలు చేసినా, ఇబ్బందులకు గురిచేసినా, డబ్బులు చెల్లించిన తర్వాత తిరిగి వాపస్ ఇవ్వకున్నా బాధితులు ఎవరు ఫిర్యాదు చేసినా అధిక వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం.

– సన్‌ప్రీత్‌సింగ్, ఎస్పీ

గంజాయిని అరికట్టండి

- పోలీసులకు ప్రభుత్వ విప్ ఆదేశం
- 'సాక్షి' కథనానికి స్పందన

సాక్షి స్పందన

గొల్లపల్లి: మండలంలో గంజాయి అమ్మకాలు, వినియోగాన్ని అరికట్టాలని, అందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. 'గంజాయి మత్తుతో యువత చిత్తు' శీర్షికన 'సాక్షి'లో ఈనెల 22న ప్రచురితమైన కథనానికి స్పందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆయన సాక్షి కథనాన్ని చదివి వెంటనే గొల్లపల్లి ఎస్సై సతీశ్‌తో మాట్లాడారు. గ్రామాల్లో గంజాయి అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని తెలిపారు. గంజాయి మత్తులో యువత, విద్యార్థులు, కార్మికులు బలవుతున్నారని, నియోజకవర్గం, జిల్లాలో పూర్తిస్థాయిలో అరికట్టేందుకు తగిన ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాను కోలుకున్న తర్వాత దీనిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు.



సాక్షి కథనాన్ని చదువుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

కేసీఆర్ పాలన గుర్తు చేసుకుంటున్న ప్రజలు

- కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

ఇబ్రహీంపట్నం: కోరుట్ల నియోజకవర్గంలోని ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయామని అంటున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని 7 గ్రామాల్లో 18 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఇవ్వడం లేదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చేదాకా పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భారతి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఆర్‌బిఐ రమేశ్, గంగాధర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల ధశరథ్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ బద్దం గోపి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే సాయం

కొండగట్టు: గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పాప వైద్యానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. కొడిమ్యాలకు చెందిన చిలువేరి నరేశ్ శరణ్య దంపతులకు ఏడాది పాప ఉంది. కొద్ది రోజుల క్రితం పాప గుండెకు రంధ్రం ఉందని, వైద్యానికి రూ. 8 లక్షలు ఖర్చవుతుందని డాక్టర్లు తెలుపడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం దంపతులు గురువారం నరేశ్ ఇంటికి వెళ్లి రూ.లక్ష సాయం అందజేశారు. వైద్యానికి అయ్యే ఖర్చులను కూడా సీఎం ఆర్ఎఫ్ నుంచి ఇప్పిస్తానని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ గౌడ్,గడ్డం జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.



రూ.లక్ష సాయం అందిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల: ప్రైవేటు ఆస్పత్రులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న సురేశ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల నిర్వహణ లోపాలపై డీఎంహెచ్‌వో పుప్పాల శ్రీధర్ తెలిసికూడా సహకరిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా పేషెంట్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహించకుండా ప్రైవేట్ ఆస్పత్రులు, క్లీనిక్‌లు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులకు పంట రుణాల పంపిణీ

జగిత్యాలఅగ్రికల్చర్: జగిత్యాల సహకార సంఘం నుంచి రైతులకు రూ. 20 లక్షల మేర పంట రుణాలను గురువారం సొసైటీ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి అందజేశారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి, సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు శీలం సురేందర్, సీఈవో గాజెంగి వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తహీనతను నివారించాలి

జగిత్యాల: బాలబాలికల్లో రక్తహీనతను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌బీఎస్‌కే జిల్లా నోడల్ అధికారి అనిల్ అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల కళాశాలలో విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తహీనత గురించి, ఇతర అన్ని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం ప్రతి విద్యార్థినీలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అలియా మక్సూద్, వైద్యాధికారి విద్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏం సాధించారని విజయ సంకల్పయాత్ర?

మల్యాల: బీజేపీ నాయకులు విజయ సంకల్ప యాత్ర ఎందుకు చేస్తున్నారో చెప్పాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మల్యాలలో గురువారం మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మభ్యపెట్టేందుకు అడ్డగోలు హామీలు ఇస్తూ, ప్రజల మనోభావాలతో ఆటలాడుతున్నాయన్నారు. బీజేపీ కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని, ఒక్క ఐఐటీ సంస్థ ఏర్పాటు చేయలేదని, సమ్మక్కసారలమ్మ జాతరకు నిధులు ఏనాడైనా ఇచ్చారా.. ఏం సాధించారని విజయ సంకల్పయాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంపీగా వినోద్‌కుమార్ అనేక అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలుపై దృష్టిసారించడం లేదని వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కేటీఆర్ చొరవతో జైలు నుంచి విముక్తి

మండలంలోని మానాల గ్రామానికి చెందిన శివరాత్రి హనుమంతు దుబాయ్ జైలులో 18 ఏళ్లపాటు జైల్లో ఉన్న బాధితులను కేటీఆర్ చొరవతో జైలు నుంచి రవిశంకర్ తెలిపారు. గురువారం మానాలలో హనుమంతును కలిసి పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీటీసీ కొండపల్కల రాంమోహన్‌రావు, పాక్స్ చైర్మన్ సాగర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

అంకితభావంతో విధులు నిర్వహించాలి

మల్లాపూర్: పోలీసులు అంకితభావం, జవాబుదారితనంతో విధులు నిర్వహించాలని మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు అన్నారు. మల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఎస్సై, పోలీస్ సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో గస్తీ, పెట్రోలింగ్, విజుబుల్ పోలీసింగ్‌ను పెంచాలన్నారు. పాతనేరస్తులు, సస్పెక్ట్‌లు, రౌడీషీటర్లపై నిఘా పెట్టాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఎస్సై సెల్ నంబర్ 8712656796కు సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట మెట్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై కిరణ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

మల్లాపూర్: గ్రామాల్లో సంపూర్ణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పీసీసీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని ముత్యంపేటలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణ పనులను గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎల్లాల జలపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో దొంగ

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లిలో ద్విచక్రవాహనం నుంచి డబ్బులు దొంగిలించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. గోవిందుపల్లికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి ముందు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం నుంచి నగదును దొంగిలించాడు. అక్కడే ఉన్న వారు చూసి ద్విచక్ర వాహన యజమానికి చెప్పడంతో వారు ఆ యువకున్ని నిలదీయగా పొంతనలేని సమాధానం చెప్పుకుంటూ వారిపైనే దాడికి యత్నించాడు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు దొంగతనం చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

ద్విచక్ర వాహనం చోరీ

జగిత్యాలక్రైం: జిల్లాకేంద్రంలోని ధరూర్ క్యాంప్‌లోగల మాతాశిశు సంక్షేమ కేంద్రం వద్ద బుధవారం రాత్రి పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాన్ని గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. రాయికల్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన బండి వినోద్ తన భార్య ఆస్పత్రిలో డెలివరీ కాగా, ఆస్పత్రికి వచ్చాడు. తన పల్సర్ ద్విచక్ర వాహనాన్ని ఆస్పత్రి ముందు పార్కింగ్ చేసి లోనికి వెళ్లి వచ్చేసరికి గుర్తుతెలియని దొంగ ఎత్తుకెళ్లాడు. దీంతో బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై దత్తాత్రి తెలిపారు.

మహిళ అదృశ్యం

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని తులసీనగర్‌కు చెందిన మహిళ (37) అదృశ్యమైనట్లు పట్టణ ఎస్సై మన్మథరావు తెలిపారు. తులసీనగర్‌కు చెందిన మహిళ బుధవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బాదంపల్లిలో ఉన్న తన కూతురును తీసుకువస్తానని భర్తకు చెప్పి వెళ్లారు. అక్కడకు వెళ్లలేదని, ఇంటికి కూడా తిరిగి రాకపోవడంతో భర్త వినోద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై తెలిపారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు చిలివేరి రాజమల్లయ్య గురువారం తాటిచెట్టుపై నుంచి జారిపడి తీవ్రంగా గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఎప్పటిలాగే తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడని, కుడి కాలు విరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

ముస్తాబైన మల్లికార్జునుడు



ముస్తాబైన మల్లికార్జున స్వామి ఆలయం

మల్లాపూర్: మండలంలోని రత్నాపూర్‌లోగల మల్లన్న గుట్టపై కొలువుదీరిన శ్రీమల్లికార్జునస్వామి జాతర మహోత్సవానికి ముస్తాబయ్యారు. ఈనెల 23 నుంచి 27 వరకు స్వామివారికి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 24న కల్యాణం, బోనాలు, 25న రథోత్సవం, 26న అగ్నిగుండం, నాగవెల్లి, 27న హోమం, పూర్ణహుతి ఉంటుంది. అనంతరం అన్నదానం ఉంటుందని ఆలయకమిటీ సభ్యులు తెలిపారు.

అలరించిన పల్లె వాతావరణం

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ స్కూల్ ప్రొఫెషన్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిన్నతనం నుంచే వివిధ వృత్తుల ప్రాముఖ్యతను తెలుపుతూ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతు వేషధారణ, పోలీస్‌స్టేషన్, రెస్టారెంట్ ఇలా ప్రతి ఒక్కదానిని ప్రదర్శించారు. నమూనా స్టాల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.



రైతుల వేషధారణలో విద్యార్థులు

సంక్షిప్త వార్తలు

బడ్జెట్‌లో మార్పులు చేయాలి

జగిత్యాల: పురపాలక చట్టంలో మార్పులు చేసి 2019లో కొత్త చట్టాన్ని రూపొందించారని, ఈ కొత్త చట్టం ప్రకారం బడ్జెట్ రూపకల్పన చేయాలని 35వ వార్డు కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీ మంత్రికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20 శాతం నీటి సరఫరా, కొత్త పైప్‌లైన్ వేయడం, 13 శాతం మురికికాలువల నిర్మాణానికి, 19 శాతం రోడ్లు వేయుటకు, 7 శాతం వీధిదీపాలకు, అలాగే 7 శాతం టాయిలెట్స్‌కు, 10 శాతం శానిటేషన్ బడ్జెట్‌లో కేటాయించేదని, కానీ కొత్త చట్టం ప్రకారం 1/3 మాత్రమే కేటాయిస్తున్నారని, దీని వల్ల అన్ని వర్గాల వారికి న్యాయం జరగడం లేదన్నారు. బడ్జెట్‌లో మార్పులు చేయాలని కోరారు.

పోలీస్ క్రీడలకు తాండ్ర్యాల క్రీడాకారుడు

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాలకు క్రీడాకారుడు, రిజర్వ్ ఎస్సై ఆమెట అశోక్ ఆల్ ఇండియా పోలీస్ క్రీడలకు ఎంపికయ్యారు. అశోక్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆర్ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్నారు. మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఈనెల 26 నుంచి మార్చి రెండో తేదీ వరకు జరిగే క్రీడల్లో టేబుల్ టెన్నిస్, మిక్సిడ్ డబుల్స్ విభాగాల్లో రాష్ట్ర పోలీస్ జట్టు తరఫున పాల్గొననున్నారు.

బీసీ గురుకులం ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్

జగిత్యాల: జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత కేవీ.నరేందర్ రాసిన రచనలపై పరిశోధనలు చేసినందుకు కరీంనగర్ జిల్లా సైదాపూర్‌లోని బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తాడూరి రవీందర్‌కు కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి తెలుగు సాహిత్యంలో డాక్టరేట్ లభించింది. కేవీ.నరేందర్ రచించిన రచనలు, పరిశీలన అంశంపై రవీందర్ తెలుగు ప్రొఫెసర్ పతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తనకు డాక్టరేట్ లభించడం తన అదృష్టమని పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఇబ్రహీంపట్నం: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. గురువారం మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గోదావరి నుండి ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా యామాపూర్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్ యాజమానిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

స్కౌట్‌తో విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ

రాయికల్: స్కౌట్‌తో విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందుతుందని ఎస్సై అజయ్ అన్నారు. పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో గురువారం స్కౌట్ అండ్ గైడ్స్ ఉద్యమ రూపకర్త పావెల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, విద్యార్థులకు స్కౌట్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణతో పాటు, స్నేహ దృక్పథం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్, డైరెక్టర్ నిఖిల్, స్కౌట్ శిక్షకుడు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

న్యాయవాదుల సంతాపం

మెట్‌పల్లిరూరల్: న్యాయకోవిదుడు,సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలి ఎస్ నారిమన్ మృతి పట్ల మెట్‌పల్లి పట్టణంలో న్యాయవాదులు సంతాపం ప్రకటించారు. గురువారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింబాద్రి, న్యాయవాదులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ధర్మపురి : మండలంలోని రాయపట్నంలో రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే సీసీరోడ్ల పనులను గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఎస్ దినేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, మండల యూత్ అధ్యక్షుడు రాందేనీ మొగిలి, నాయకులు గటికె కమలాకర్ తదితరులున్నారు.

బీఎస్పీ జోన్–1 కన్వీనర్‌గా లింబాద్రి

మెట్‌పల్లిరూరల్: బహుజన సమాజ్ పార్టీ జోన్–1 కన్వీనర్‌గా మెట్‌పల్లి పట్టణానికి చెందిన న్యాయవాది పుప్పాల లింబాద్రి నియామకమయ్యారు. జోన్ పరిధిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కా

ఇంటర్ పరీక్ష కేంద్రం పరిశీలన

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరగనున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ ప్రసాద్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు ఉన్నాయా లేదా పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్, కేజీబీవీ ప్రత్యేకాధికారి రజిత పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

గొల్లపల్లి: గొల్లపల్లి మోడల్‌స్కూల్‌లో 6వ తరగతిలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు గడువును మార్చి 2 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అభ్యంతకర పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

కోరుట్ల: హిందూ సంస్కృతీ సంప్రదాయాలను కించపరిచే విధంగా అభ్యంతకరమైన పోస్టులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేశ్ అన్నారు.గురువారం కోరుట్ల మాట్లాడారు. ఎఖీన్‌పూర్‌కు సంబంధించిన ఓ వాట్సాప్ గ్రూప్‌లో సింగిల్‌విండో సీఈవో తాజుద్దీన్ బాబా అభ్యంతరకరమైన పోస్ట్ చేశాడన్నారు.దీనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌పై చర్యలు తీసుకోలేదని అడ్మిన్‌పై కూడా కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ నరేశ్, నాయకులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో కవలల దినోత్సవం



కవలలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రిన్సిపాల్

కొండగట్టు: కొడిమ్యాల ప్రభుత్వ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో కవలల దినోత్సవం ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఎనిమిది మంది కవల విద్యార్థులకు ప్రినిపాల్, ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ప్రిన్సిపాల్ బి.లావణ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.